## శ్రీ ఆదిత్య సందర్శించిన హీల్ ప్రాజెక్ట్ ఐర్లాండ్ ప్రతినిధులు

**ఘన స్వాగతం పలికిన ఆదిత్య విద్యాసంస్థ యాజమాన్యం**

బపెన్ పవర్, – నెల్లిమర్ల :

ఆదివారం హీల్ ప్రాజెక్ట్ ప్రతినిధులు నెల్లిమర్ల నగర్ పంచాయతీలో గల శ్రీ ఆదిత్య విద్యాసంస్థను, శ్రీచిన్నమాంబ సేవ యోజన సంఘం ప్రతినిధులు సందర్శించారు. ఈ పాఠశాలలో జిల్లా ప్రాజెక్ట్ ప్రతినిధి తలాడ దీప్తి ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిల్డ్రన్ పార్లమెంట్ ను గత రెండు సంవత్సరాల క్రితం చిన్నమాంబ యువజన సేవా సంఘం ద్వారా స్థాపించడం జరిగింది. దీన్ని సందర్శించడానికి ఐర్లాండ్ దేశం నుండి స్టీఫెన్, ఉత్తరాఖండ్ నుండి ప్రాజెక్ట్ మేనేజర్ కిస్మత్ నంద పాల్గొన్నారు. భగత్ సింగ్ బాలసమితి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు కోలాటం వివిధ నృత్య కార్యక్రమంలో ప్రదర్శించారు వీరిని పాఠశాల యాజమాన్యం డాక్టర్ వి సూరిబాబు, అమృత సాలువతో సత్కరించారు. అనంతరం స్కూల్ ఆవరణలో ఉన్న ఇండోర్ క్రికెట్, వాలీబాల్ విద్యార్థులతో ఆడారు. ఈ సందర్భంగా మా ప్రాజెక్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న ఆల్ రౌండ్ ఆక్టివిటీస్ ఎడ్యుకేషన్ విద్యార్థులు భవితకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కొత్తపేటలో స్థాపించిన అనంతరం మహాత్మా గాంధీ బాల సమితి సందర్శించారు

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# అంబటిని ఎప్పుడో కాపు కుల పెద్దలు వెలేశారు...

**-జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..**

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 08.


వైసీపీ కాపు నేతలకు మంచిబుద్ధి ప్రసాదించాలని ఆదివారం శ్రీనివాసరావుతోటలోని స్వర్గీయ వంగవీటి రంగా విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన కూటమి నేతలు , కాపు నాయకులు.కాపుల అత్మాభిమానాన్ని హననం చేస్తూ మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబుని కాపు పెద్దలు కులం నుంచి వెలేశారని , అప్పటి నుంచే అంబటికి కాపు జాతికి సంభంధం తెగిపోయిందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కాపుల అభ్యున్నతి కోసం , వారి సంక్షేమం కోసం పోరాడిన వారు నాయకులు అవుతారు కానీ తమ స్వార్థం కోసం కులాభిమానాన్ని తాకట్టు పెట్టే అంబటి రాంబాబు లాంటి వాళ్ళు కుల ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారని అయన విమర్శించారు. జగన్ రెడ్డి క్షుద్ర రాజకీయాలకు పావులుగా మారిన వైసీపీలోని కాపు నాయకులకు మంచిబుద్ధి ప్రసాదించాలని కూటమి నేతలు, కాపునాడు నాయకులు ఆదివారం శ్రీనివాసరావుతోటలోని వంగవీటి రంగా విగ్రహానికి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతుందన్నారు. ప్రజలు ఎటువంటి బాధలు , సమస్యలు లేకుండా సంతోషంగా , ఆనందంగా జీవనం కొనసాగిస్తూ వైసీపీ పార్టీని పూర్తిగా మరచిపోయారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్ రెడ్డి తమ ఉనికిని కాపాడుకునేందుకు క్షుద్ర రాజకీయాలకు తెరతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కుల విద్వేషాలు రెచ్చకొడుతూ కుట్రలు పన్నారని అందుకు కాపు కులంలోని అంబటి రాంబాబు లాంటి నేతల్ని ఎంచుకున్నారని దుయ్యబట్టారు. ఒక ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుని సభ్యసమాజం సిగ్గుపడేలా అంబటి రాంబాబు వ్యాఖ్యనించటం క్షమార్హం కాదన్నారు. ఒక వ్యక్తిగా అంబటి చేసిన వ్యాఖ్యలను కులానికి ఎందుకు ఆపాదిస్తున్నారని వైసీపీ నేతల్ని అయన ప్రశ్నించారు. అంబటి రాంబాబుకి మొదటినుంచి రాజశేఖర్ రెడ్డికి , అ తరువాత జగన్ రెడ్డికి ఊడిగం చేయటం అలవాటని ఏద్దేవా చేశారు. అంబటి రాంబాబు అవ లక్షణాలను కుటుంబ సభ్యులు మొదట్లోనే అరికడితే బాగుండేదన్నారు. ఇప్పుడు ఇలాంటి దుస్థితి వచ్చేది కాదన్నారు. వైసీపీలోని కాపులు విహార యాత్రలకు వచ్చినట్లు అంబటి రాంబాబు ఇంటికి వచ్చి వెళు న్నారన్నారు. వీరికి కాపులపై ఇంత ప్రేమ ఉంటే 2019 ఎన్నికల ప్రచారంలో తాను కాపులకు రిజర్వేషన్లు ఇవ్వనని జగన్ రెడ్డి ఖరాఖండిగా చెబితే అప్పుడు మీ నోర్లు ఎందుకు మూగబోయాయని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ డబ్ల్యు యస్ రిజర్వేషన్లలో కాపులకు ఇచ్చిన ఐదు శాతం రిజర్వేషన్లను సైతం తీసేసి జగన్ రెడ్డి ఎంతోమంది కాపు విద్యార్థుల , ఉద్యోగస్థుల జీవితాలతో ఆడుకుంటే ఎందుకు నిలదీయలేదని ధ్వజమెత్తారు. ప్రజల అభిమానాన్ని , సొంత కులస్థుల ప్రేమను పొందే ఒక్క లక్షణం కానీ అర్హత కానీ వైసీపీ కాపు నేతలకు లేదన్నారు. ప్రజలు , కూటమి నేతలు జగన్ రెడ్డి సృష్టించే రాజకీయ విధ్వంశాల పట్ల ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆళ్ళ హరి కోరారు.జిల్లా తెలుగు పార్లమెంట్ కార్యదర్శి గంటా మౌళిక మాట్లాడుతూ ఏనాడూ కాపుల గురించి మాట్లాడని అంబటి రాంబాబుకు ఇప్పుడు కులం గుర్తుకు



వచ్చిందా అంటూ ప్రశ్నించారు. కులానికి గౌరవం తెచ్చేవారు కుల నాయకులు అవుతారని, తమ స్వార్థం కోసం కులాన్ని భ్రష్టు పట్టించేవారు నాయకులు కారని , చరిత్ర హీనులుగా మిగులుతారని మౌళిక అన్నారు. కార్యక్రమంలో కూటమి మహిళా నాయకురాళ్లు శ్రావణ కుమారి , గంటా మౌళిక , సరోజినీ, టీడీపీ డివిజన్ అధ్యక్షులు ఉల్లి గోపాల్ , జనసేన నగర కార్యదర్శులు మెహబుబ్ భాషా , బండారు రవీంద్ర , పావులూరి కోటి , జిల్లా కాపునాడు యువత అధ్యక్షులు తులసి అరుణ్ కుమార్ , జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్, నాజర్ వలి , కోలా అంజి , బద్రి , అప్పిశెట్టి రంగా , గోపు సాంబ , సుబ్బారావు , శేషు , వెంకట్ , గోవింద్, చిరంజీవి , హేమంత్, రమేష్ , బాలాజీ , స్వామి , రాఘవులు , శెట్టి శ్రీను , రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు

# గుంటూరు నగరంలో తాగునీటి సరఫరాలో అంతరాయం...

బపెన్ పవర్, గుంటూరు,ఫిబ్రవరి,08.(సోమవారం) సాయంత్రం నుండి ఫిబ్రవరి 10 (మంగళవారం) వరకు.పునరుద్ధరణ: మంగళవారం సాయంత్రం పాక్షికంగా, బుధవారం ఉదయం నుండి యధావిధిగా సరఫరా జరుగుతుంది.కారణం..తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ నుండి నీటిని పంపింగ్ చేసే లైనుపై, సీతానగర్ వద్ద లీకేజీ ఏర్పడింది.నీటి వృధాను అరికట్టడానికి, ఫిబ్రవరి 9వ తేదీ ఉదయం 6 గంటల నుండి మరమ్మతు పనులు చేపట్టనున్నారు. దీనివలన ఫిల్టరేషన్ ప్లాంట్ పూర్తిగా నిలిపివేయబడుతుంది.



నీటి సరఫరా నిలిచిపోయే ప్రాంతాలు: తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ పరిధిలోని నెహ్రూనగర్, శారదకాలనీ, వసంతరాయపురం, రాజీవ్ గాంధీ నగర్, హనుమయ్యనగర్, స్తంబాలగరువు, శ్యామలనగర్, గుజ్జనగుండ్ల, కోర్ట్ కాంపౌండ్, ఏటి అగ్రహారం, నల్ల చెరువు, బిఆర్ స్టేడియం, శ్రీనివాసరావు తోట మరియు తారకరామనగర్ రిజర్వాయర్ల ప్రాంతాలలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది.నగర ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి, ముందుగానే తమకు కావలసిన నీటిని నిల్వ చేసుకోవాలని మరియు నగరపాలక సంస్థకు సహకరించాలని కమిషనర్ కె.మయూర్ అశోక్ కోరారు

## గుంటూరు మెడికల్ కాలేజీ మెడికల్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన డైరెక్టర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్..




బపెన్ పవర్,గుంటూరు, ఫిబ్రవరి, 08..

గుంటూరు మెడికల్ కాలేజీలో జరుగుతున్న మెడికల్ ఎగ్జిబిషన్‌ను ఈ రోజు డాక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఐఏఎస్, డైరెక్టర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అనాటమీ విభాగం, సర్జరీ విభాగం సహా పలు విభాగాల్లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్లను సందర్శించి, వాటి వివరాలను తన కుమార్తెకు వివరిస్తూ చూపించారు. అలాగే అక్కడ ఉన్న స్వచ్ఛంద వైద్య విద్యార్థులు మరియు వైద్యుల నుంచి ఎగ్జిబిట్లకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో ముచ్చటిస్తూ, తన ఎంబీబీఎస్ రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి డాక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఐఏఎస్ ని శాలువాతో సత్కరించారు.తదనంతరం డాక్టర్ భరత్ గుప్తా వైద్య విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బందిని అభినందిస్తూ, ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

ఈ రోజు మొత్తం 4,184 మంది ఈ మెడికల్ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ, సందర్శకులు ముందస్తుగా వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల వద్ద నేరుగా టికెట్లు తీసుకోవడం వల్ల ఒక్కసారిగా గుంపులు ఏర్పడే అవకాశముందని, ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ఆ సమస్యను నివారించవచ్చని తెలిపారు.అలాగే ప్రిన్సిపల్ అన్ని విభాగాలను సందర్శించి, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి...

పెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 08.

రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం..

సొంత వాహనంలో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన ఎమ్మెల్యే.గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు మరోసారి తన ఉదారతను, మానవత్వాన్ని చాటుకున్నారు.ఆదివారం కొండవీడులో జరుగుతున్న ఉత్సవాలకు హాజరైన అనంతరం తిరుగు ప్రయాణంలో ఉండగా, ఫిరంగిపురం కొండవీడు మధ్య రహదారిలో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు ప్రమాదానికి గురై కారును ఢీకొని తీవ్రంగా గాయపడిన విషయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గమనించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆలస్యం చేయకుండా వెంటనే క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. రక్తస్రావంతో బాధపడుతున్న వారిని తక్షణమే తన స్వంత వాహనంలో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)కు తరలించారు.ఆసుపత్రికి చేరుకున్న వెంటనే అక్కడ గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధితులకు అవసరమైన అన్ని రకాల చికిత్సలు అందేలా వ్యక్తిగతంగా పర్యవేక్షించారు.ఎలాంటి పరిచయం లేని తమను ప్రమాద సమయంలో ఆదుకుని, ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి మానవత్వానికి క్షతగాత్రులు మరియు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ప్రతినిధి అంటే కేవలం పాలన పరమైన బాధ్యతలు మాత్రమే కాక, ప్రజల కష్టాల్లో తోడుండడమనే విషయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరోసారి ఆచరణలో చూపించారని స్థానికులు ప్రశంసిస్తున్నారు.



# మాజీ మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు...రాచకొండ లక్ష్మయ్య...

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 08..

గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీసులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య మాట్లాడుతూ మాజీ మంత్రి రోజా ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ భూమికి మూడు అడుగులు ఉండే కొత్తగా గెలిచిన ఎమ్మెల్యే ఎగిరెగిరి పడుతుంది. మాజీ మంత్రి రోజా నీవు అధికారం లేనప్పుడే తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు నీవు ఏవిధంగా మాట్లాడావో ప్రజలందరూ చూశారు మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరినాక ఏ విధంగా మాట్లాడావో ప్రజలు చూశారు ఒక్కసారి గెలిచిన దమ్మున్న నాయకురాలు ఒక బీసీ సామాజిక వర్గం చెందిన రజక ప్రజా ప్రతినిధి మహిళని మాజీ మంత్రి రోజా కించపరిచి మాట్లాడుతున్నావ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు, మంత్రిగా ఉండి దౌర్జన్యాలు ఏ రకంగా చేశావో ప్రజలందరూ చూశారు నీ నగరి నియోజకవర్గంలో డిపాజిట్ లేకుండా నిన్ను నీ పార్టీని ఓడించారు మీకు ప్రజలు 150 సీట్లు ఇస్తే మీరు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారు , కాబట్టి మీకు ప్రజలు 11 సీట్లకి ఇచ్చారు, మాజీ మంత్రి రోజా నీకు ఇంకా బుద్ధి రాలేదు, ఊరు మీదకు వదిలి ఆంబోతు లాగా మాట్లాడుతున్నావ్. జాగ్రత్త ఖబర్దార్, నీవు మంత్రి పదవి కూడా చేశాం సంస్కారం లేకుండా సంస్కారం హీనంగా ఒక రజక శాసన సభ్యురాలని కించపరిచే విధంగా మాట్లాడుతున్నావ్, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రాసుకున్న నాగేశ్వరావు మాట్లాడుతూ రోజా ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన రజక జాతి శాసన సభ్యురాలను అవమానకరంగా మాట్లాడ తున్నావ్ దాని ఖండిస్తూ మీ నగరి నియోజకవర్గంలో బట్టలు ఉతికినట్టు అక్కడ ఉతికిస్తామని డైరెక్టర్ రాచకొండ నాగేశ్వరావు హెచ్చరించారు, జగనన్న ఐదు సంవత్సరాలు ప్రభుత్వంలో ఉండి నీవు ఏ రకంగా అప్పటి ప్రతిపక్ష నాయకులకు చంద్రబాబు నాయుడును పరాభంగా మాట్లాడావో ప్రజలు చూశారు, జగనన్న సైక్ చేస్తే మీరు మాట్లాడతారు,ఇక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు సైక చేయాల్సిన అవసరం లేదు అది గుర్తుంచుకో మాజీ మంత్రి రోజా, మా పార్టీ క్రమశిక్షణ పార్టీ కాబట్టి ఇప్పటిదాకా ఆగాము లేకపోతే ఎప్పుడో మీ జాతకాలు బయటపడేయ్ అది తెలుసుకోవాలి మాజీ మంత్రి రోజా నోరు ఉంది ఏదైనా మాట్లాడొచ్చు అనుకో మేము కూడా మాట్లాడతాం కానీ మేము క్రమశిక్షణ ఉన్న పార్టీలో ఉన్నాం కాబట్టి మాట్లాడలేకపోతున్నాం, నీలాంటి పనికిమాలిన పార్టీలో ఉంటే మీ లాగానే మాట్లాడుతాం ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కించపరిచి మాట్లాడుతున్నావ్ జాగ్రత్తగా ఉండు మాజీమంత్రి రోజా నిన్ను బట్టలు ఏ విధంగా బండకేసి బత్తారు ఆ విధంగా నిన్ను కూడా బండ చేసి బాధతో నీకు పట్టిన మురికి వదిలించే విధంగానే నీకు వదిలేవరకు చూస్తామని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారుఈ సమావేశంలో రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రాసుకున్న నాగేశ్వరావు జిల్లా అధికార ప్రతినిధి గడ్డం శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి తుమ్మేటి మురళి 45వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సాయి రజక సంఘ మహిళ అధ్యక్షురాలు రమణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వంగపాటి అంజయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244

# కార్థనూర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ మల్లన్న జాతరలో....

## పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్, ఐలాపూర్ మాణిక్ యాదవ్

(పటాస్ చేర్ సంగారెడ్డి జిల్లా. పెన్ పవర్ కార్థనూర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ మల్లన్న జాతర ప్రాంగణంలో నాయకులు భక్తులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి సమస్యలు మరియు అభివృద్ధి అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు.స్థానిక గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులతో భేటీ అయి జాతర ఏర్పాట్లు, భద్రత, త్రాగునీటి సౌకర్యాలు, ట్రాఫిక్ సౌకర్యాలపై సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే పండుగలు, జాతరలు మన సంస్కృతిసంప్రదాయాల ప్రతీకలని, ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రాంత ప్రజలకు శాంతి, ఐశ్వర్యం, ఆరోగ్యం చేకూరాలని ఆకాంక్షించారు. ప్రజలతో కలిసి జాతర వాతావరణాన్ని ఆస్వాదించి, అందరితో క్షేమ సమాచారం తెలుసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.



# భవిష్యత్తు భావన గౌడ్‌దే

పెన్ పవర్ జహీరాబాద్, ఫిబ్రవరి 8:)

పురపాలిక ఎన్నికలకు సమయం సమీపిస్తున్న కొద్దీ అభ్యర్థుల ప్రచారం విస్తృతంగా కొనసాగుతుంది.జహీరాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ 23వ వార్డులో బిజె పి అభ్యర్థి భావన గౌడ్ విజయ పథం వైపు దూసుకు వెళుతున్నారు. వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ కౌన్సిలర్ రాజశేఖర్ తల్లి గంగవతి, బీఆర్ ఎస్ నుండి మంజుల బరిలో ఉన్నారు. వార్డులో ప్రధాన పార్టీ అభ్యర్థులందరు గెలుపు పై ధీమా కనబరుస్తున్నప్పటికి విజయవకాశాలపై మల్లగుల్లాలు పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి రెండుసార్లు అవకాశం కల్పించామని ఈ సారి బిజె పి అభ్యర్థి భావన గౌడ్ ను గెలిపించాలని కోరుకుంటున్నట్లు మెజారిటీ ప్రజల అభిప్రాయంగా ఉంది. వార్డులో బీజేపీ కి ఒక్క అవకాశం ఇవ్వాల్సిందిగా స్వతహాగా వైద్య పట్టా పుచ్చుకొన్న భావన గౌడ్ ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారంలో ముందంజలో కొనసాగుతున్నారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ కూతురు కావడం, ఒక సామజికవర్గం ఓటర్లు అధిక సంఖ్యలో ఉండడం భావన గౌడ్ కు కలిసి వచ్చే అంశం. దీంతో డాక్టర్ భావన గౌడ్ విజయం దాదాపుగా ఖాయం అయిందనే విషయం వార్డ్ ప్రజలు చర్చించుకొంటున్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టండి

(సంగారెడ్డి జిల్లా. పెన్ పవర్

జోగిపేట పట్టణల లోని 11వ, 12వ,వార్డుల్లో ప్రచార కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తో కలసి పాల్గొన్న సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్యగులాబీ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న వార్డు ప్రజలు తెలంగాణకు మేలు జరగాలంటే మన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. కాంగ్రెస్..ఢిల్లీకి సంచులు మోసే పార్టీ అని అన్నారు. ఎట్టి పనికైనా మట్టి పనికైనా మన తెలంగాణ పార్టీ ఉండాలని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జోగిపేట పట్టణంలోని 11. 12 వ, వార్డుల్లో ఇమ్మయ్య పర్యటించారు. ఆయా వార్డుల్లో గడపగడపకు వెల్లి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి జోగిపేట పట్టణ ఓటర్లు వారి ఓట్లను బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు నమోదు చేసి బుద్ధి చెప్పాలని కోరారు.అందోల్ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు. అందోల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కే దక్కుతుందని అయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అందోల్ అభివృద్ధిలో తిరోగమనం పొంది 20 ఏండ్లు వెనక్కి వెళ్ళిందన్నారు. మన ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టిన రేవంత్ సర్కారుకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేయాలని వార్డు ప్రజలను కోరారు. జోగిపేట పురపీఠంపై గులాబీ జెండా ఎగురవేయాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్దే తమ అభ్యర్థుల గెలుపునకు దోహదపడుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించాలని కోరారులి.ఇ కార్యక్రమంలో చౌటకుర్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి గ్రామ అధ్యక్షులు అనంత్ తదితరులు పాల్గొన్నారు



# 1వ వార్డులో మొదటి స్థానంలో రంగా అరుణ్..

పెన్ పవర్ జహీరాబాద్, ఫిబ్రవరి 8)

జహీరాబాద్ మున్సిపాలిటీ 1వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి రంగా అరుణ్ కుమార్ మొదటి స్థానంలో ఉండి ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తున్నారు. మొదటినుండే ఈ వార్డులో కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకేనని భావివించినప్పటికి ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం దొరకకుండా రంగా అరుణ్ తన ప్రచార పర్వాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తూ వస్తున్నారు. గతంలో కౌన్సిలర్ గా గెలిపించినప్పటి నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలపై స్పందించే వ్యక్తిగా రంగా అరుణ్ పేరు ప్రఖ్యతులు సంపాదించుకొన్నారు. ప్రజలకు ఏ చిన్న అవసరం వచ్చినా తన పనిగా భావించి ప్రజా సమస్యలు తీర్చడంలో దిట్టగా ఆయనకు పేరుంది. వార్డ్ పరిధిలోని అదర్శ్ నగర్, చెన్నారెడ్డి, సాయిరాం కాలనీ, దత్తగిరి కాలనీ ఏరియా లో అందరికి సుపరిచితుడైన రంగా అరుణ్ కు ప్రజా బలం, రాజకీయ నేపథ్యం తన సామజిక వర్గం అండదండలు పుష్కలంగా ఉండడం ఆయన గెలుపుకు దోహదం చేస్తున్నాయి. ఏదేమైనా ప్రత్యర్థులకు చమటలు పట్టిస్తున్న రంగా అరుణ్ విజయం ఎవరూ ఆపలేరనేది నిర్వివాదంశం.



# ప్రచారంలో దూసుకెళుతున్న సుజిత



పెన్ పవర్ జహీరాబాద్, ఫిబ్రవరి 8)

పురపాలిక ఎన్నికల సమయం దగ్గరకు వస్తున్న కొద్దీ అభ్యర్థుల ప్రచారం ఊపందుకోంది. జహీరాబాద్ పట్టణంలోని 32వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి మజ్జిగ సుజిత విశ్వేశ్వర్ విజయ పథం వైపు దూసుకు వెళుతున్నారు. వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, బీజేపీ నుండి అలివేలు మంగ, మరో స్వతంత్ర అభ్యర్థి బరిలో ఉన్నారు. వార్డులో ప్రధాన పార్టీ అభ్యర్థులందరు గెలుపు పై ధీమా కనబరుస్తున్నప్పటికి విజయవకాశాలపై మల్లగుల్లాలు పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి రెండుసార్లు అవకాశం కల్పించామని ఈ సారి బి ఆర్ ఎస్ అభ్యర్థి మజ్జిగ సుజిత విశ్వేశ్వర్ కు గెలిపించాలని కోరుకుంటున్నట్లు మెజారిటీ ప్రజల అభిప్రాయంగా ఉంది. వార్డులో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఉండడం, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ ఎర్రుల నరోత్తం లాంటి మహామహులు ఇదే వార్డులో ఉండడం బి ఆర్ ఎస్ అభ్యర్తికి కలిసి వచ్చే అంశం. దీంతో సుజిత విజయం నల్లేరు మీద నడకేనని భావించాల్సి వస్తుంది.

# 12 లక్షల రూపాయల విలువైన పైపులను తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

## సబ్ కలెక్టర్ డీఎస్పీ పరిశీలన- ఇద్దరు యువకుల్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు ?



గుడ్లూరు, పెన్ పవర్

మండల పరిధిలోని చేవూరు గ్రామంలో ఇండోసోల్ కంపెనీకి చెందిన 12 లక్షల రూపాయలు విలువ కలిగిన 150 మీటర్ల పొడవు పైపులను గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేసిన సంఘటన ఆదివారం వెలుగులో వచ్చింది. పైప్ లైన్ దగ్ధం సమాచారం అందగానే కందుకూరు సబ్ కలెక్టర్ దామెర్ల హిమ వంశీ, కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం, సి ఐ నరేష్, ఎస్ ఐ వెంకట్రావు, తహసిల్దార్ బాలకిషోర్, పోలీస్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఇద్దరు యువకులను అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి విచారణ చేస్తున్నారు.రామయపట్నం పోర్టు సమీపంలోని ఇండోసోలార్ ప్లాంట్ వద్ద జరిగిన అనుమానాస్పద అగ్నిప్రమాదం ప్రకాశం జిల్లాలో కలకలం రేపింది. ఇండో సోలార్ ప్లాంట్ నీటి అవసరాల కోసం చెరువులో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ పైపులను గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టిన ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. రామయపట్నం పోర్టుకు సమీపంలో ఉన్న విండోస్ ప్లాంట్‌కు అవసరమైన నీటిని సమకూర్చేందుకు, చేవూరు పెద్ద చెరువులోకి గతంలో కంపెనీ భారీ ప్లాస్టిక్ పైపులను ఏర్పాటు చేసింది. ఈ పైపుల ద్వారా నీటిని ప్లాంట్‌కు తీసుకెళ్లడం, తిరిగి నీటిని వదలడం జరుగుతోంది. ముడి సరుకులను తీసుకొచ్చి ప్లేట్లు తయారు చేసే ఈ ప్లాంట్‌లో అధిక ఉష్ణోగ్రతల వద్ద ఉత్పత్తి ప్రక్రియ సాగుతోంది. ఈ ప్లాస్టిక్ పైపులు సుమారు 200 డిగ్రీల వేడిలోనే కరిగిపోయేలా ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, సుమారు 450 అడుగుల పొడవుగా ఉన్న పైపులను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే తగులబెట్టినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెల్లవారుజామున ఈ ఘటనను గుర్తించిన స్థానికులు వెంటనే ఇండో సోలార్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఈ ఘటనపై గుడ్లూరు పోలీసులకు సమాచారం అందించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కందకూరు డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం , సిఐ నరేష్ కుమార్ , ఎస్ఐ వెంకటరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. గతంలో కూడా చెరువు మధ్యలో పైపులు వేసిన విషయంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తెచ్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇండోసోలార్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా ఉన్నవారు కావాలనే పైపులకు నిప్పంటించారా? లేక మద్యం సేవించి అల్లరి చేసిన వారి పనిగా ఈ ఘటన జరిగిందా? అన్న కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. ఘటన వెనుక అసలు కారణాలు ఏమిటన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది.






# ముమ్మర ప్రచారంలో మారయ్య ముందంజ

పెన్ పవర్, జహీరాబాద్, ఫిబ్రవరి 8:)

జహీరాబాద్ పురపాలక సంఘం 22 వ వార్డ్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ముత్యాల మారయ్య ముమ్మర ప్రచారం చేస్తూ ముందంజలో ఉన్నారు. నూతనంగా ఏర్పడిన ఈ వార్డుకు మొట్టమొదటి సారిగా ఎన్నికలు జరుగనున్నాయి.మారయ్య ప్రచారానికి ప్రత్యర్థులు బేంబేలెత్తిపోతున్నారు. వార్డులో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు రంగంలో ఉన్నప్పటికిని మెజారిటీ ప్రజలు మారయ్య వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది వెంకటరమణ, నారాయణ నగర్, రెడ్ హిల్స్ తదితర ప్రాంత వాసులు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారు. తనను అవకాశం కల్పించి గెలిపిస్తే వార్డులో అనాదిగా పేరుకు పోయిన సమస్యలను పరిష్కరిస్తానని మారయ్య హామీ ఇస్తున్నారు. సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, ఉద్యాన వనం, మంచినీటి సరఫరా, విద్యుత్ దీపాలు అమర్చడం లాంటి కార్యక్రమం నిరంతరం చేపడుతానని ఓటర్లను అభ్యర్తిస్తున్నారు.



